సూర్య
హైదరాబాద్
గురువారం 14 ఫిబ్రవరి 2008

# విదేశీ సంస్కృతికి వ్యతిరేకంగా ప్రచారం

ముషీరాబాద్, ఫిబ్రవరి 13 (మేజర్‌న్యూస్) రోజురోజుకు యువతీ, యువకులలో పెరిగిపోతున్న పాశ్చాత్య నాగరికతను రూపుమాపడానికి " స్ఫూర్తి థియేటర్ " కంకణం కట్టుకుందని స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యూకేషనల్ పప్పేట్రీ ప్రధాన కార్యదర్శి ఆర్. పద్మినీ తెలిపారు. యువత వాలెంటెన్స్ డే పేరుతో చేస్తున్న విష సంస్కృతి నుంచి కాపాడటానికి, వాలెంటెన్స్ డే లో ఉన్న మంచిచెడులను యువతకు తెలియజేయడమే ఈ పప్పేట్రి ప్రదర్శన ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నగరంలోని భవన్స్ న్యూ సైన్స్ కళాశాలలో జరిగిన పప్పేట్రి ప్రదర్శనకు విద్యార్థినీ, విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని, మనలి మనం గౌరవించుకోవడంతో పాటు ఎదుటివారిని కూడా గౌరవించాలన్నే సందేశంతో పద్మినీ, రంగరాజన్ బృందం ఈ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టిందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య అనురాగం, అపాయ్యత, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు మన పూర్వీకులు చేసిన కృషి పాశ్చాత్య సంస్కృతి

పప్పేట్రీ ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

కారణంగా తెరమరుగైయ్యే ప్రమాదంలో పడినందున స్వచ్ఛంధ సంస్థలు, విద్యార్థులు, మేధావులు దానిని కపాడుకోవడానికి కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రోజురోజుకు మారుతున్న వస్త్రధారణ, ఆహారం, సంబంధ బాంధవ్యాల విషయాలలో జాగ్రత్తపడాలని ఆమె సూచించారు. ఈ పప్పేట్రీతో నగరంలో పలు ప్రదర్శనలు ఇచ్చి విదేశి విష సంస్కృతికి వ్యతిరేకంగా ప్రచారోద్యమాన్ని చేపడుతామని ఆమె పేర్కొన్నారు.

**Puppet Presentation on "Building Healthy Relationship" at Bhavan's New Science College, Hyderguda--- Surya Telugu Daily Hyderabad Edition February 14, 2008**